శ్రీ శివగిరి మణికంఠ క్షేత్ర అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.1.50 లక్షల విరాళం

- ఆధ్యాత్మిక ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు
- అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం నూతనకల్లు గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ శివగిరి మణికంఠ క్షేత్ర అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1,50,000 (ఒక లక్షా యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే సదుద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.హిందూ ధర్మ పరిరక్షణలో, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా, భక్తికి, ధర్మానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఇటువంటి పవిత్ర క్షేత్రాల అభివృద్ధికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు దాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.శ్రీ శివగిరి మణికంఠ క్షేత్ర అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఇలాంటి సహకారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరబాబు ముదిరాజ్, ఎస్.కె నాగుల్ మీరా, కాంగ్రెస్ నాయకులు గోగుల వెంకటయ్య , కళ్యాణపు వెంకటయ్య, మధు తోట శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు నాయుడు శ్రీను పసుపులేటి ప్రభాకర్ వెంకటేశ్వర్లు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ ఆర్ ఠాగూర్ విద్యాసంస్థ లోని క్రాంతి కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రకృతితో మమేకమై రంగురంగుల పూలు సేకరించి చక్కటి రూపాలతో బతుకమ్మలను తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సౌభాగ్యానికి చిహ్నం అని ఇది తెలంగాణ ప్రజల సాంప్రదాయాలను ప్రతిబింబింప చేసే పండుగని కొనియాడారు. విద్యా సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు జాతి, కుల, మతాల ప్రమేయం లేకుండా ప్రకృతి భాగస్వామ్యంతో మహిళలు జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ , డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు నాగలక్ష్మి, కల్పన, వేణు.విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

హనుమకొండ, ధర్మసాగర్, అక్టోబర్ 10, అక్షరం న్యూస్:

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ధర్మసాగర్‌లో మహిళలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగలో మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను పురస్కరించుకొని ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామంలోని మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను ఆటపాటలతో సందడి చేశారు.తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లుగ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఎలియా ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేకంగా లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు డీజేను అందుబాటులో ఉంచారు. దీంతో గ్రామపంచాయతీ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.పోలీసుల బందోబస్తు

బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు



ఓక్కేసి పువ్వేసి చందమామ

- బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
- వైరా పట్టణంలో వెల్లి విరిసిన బతుకమ్మ వైభవం
- ఆటపాటలతో కోలాటాలతో మహిళలు సందడి..



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 10(అక్షరం న్యూస్)

బతుకమ్మ ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా జరిగే ఎంగిలి పువ్వుల బతుకమ్మతో శనివారం ప్రారంభమయ్యాయి ముందు రోజు సేకరించిన పూలతో బతకమును చేర్చడం కొన్ని ప్రాంతాల్లో భోజనం చేసిన తర్వాత తయారు చేయడం వల్ల ఇలా పిలుస్తారని పూర్వీకులు చెబుతారు అమ్మవారికి ఈరోజు నువ్వులు బియ్యప్పిండి నూకలతో నైవేద్యం చేశారు మహాలయ అమావాస్య కావడంతో పితృదేవతలకు నైవేద్యం పెట్టారు తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకగా నిలిచే బతుకమ్మ సంబరం వైరాలో గ్రామాల్లో పట్టణాల్లో వాడవాడలా పల్లెలో మొదలైంది తంగేడు గునుగు గుమ్మడి కట్ల గులాబీ బంతిపూలతో అందంగా పేర్చిన బతుకమ్మ చుట్టూ ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ ఏమేమి కాయప్పునే బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడే మహిళలు తొమ్మిది రోజులు పాటు

సాగే బతుకమ్మ వేడుకలు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఇంట్లో ప్రతి వీధిలో పండుగ శోభ సంతరించుకోగా ఎక్కడికక్కడ బతకమ్మలు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వైరా శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సాయిబాబా మందిర కమిటీ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయం లక్ష్మీ గణపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా కమిటీ సభ్యులు ప్రారంభించారు మహిళలు ఇంటి వద్ద తీరక పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి అందులో పసుపుతో గౌరమ్మను ప్రతిష్టించి ప్రత్యేక ఆరాధనలు చేసి తల్లి చల్లగా చూడాలని ప్రణమిల్లారు సాయంత్రం బతుకమ్మ కూడళ్ల వద్ద వద్ద ఉంచారు వైరా గాంధీ చౌక్ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం సాయిబాబా మందిరంలో మరియు శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఆడుతూ పాడుతూ కోలాటాలతో హోరెత్తించారు సాంప్రదాయ దుస్తులు ధరించి బతకమ్మను చుట్టూ సామూహికంగా తిరుగుతూ బతుకమ్మ పాటకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడి పాడి పూల పండగకు వన్నెతెచ్చారు.

న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

తెలంగాణాకి తలమానికంగా నిలిచే

బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయనులు మరియు విద్యార్థినులు పది అడుగుల భారి బతుకమ్మను అత్యంత భక్తి శ్రద్ధలతో రకరకాల రంగుల పూలను పేర్చి, బతుకమ్మపైన గౌరీదేవిని ఉంచి పూజలు నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, లగడపాటి ప్రభాకర్ గౌరి దేవికి పూలను అలంకరించి, నైవేద్యం సమర్పించి సంబురాలను ప్రారంభించారు. అనంతరం చప్పట్లతో, కోలాటాలతో, కోలాహలంగా బతుకమ్మను

కొలిచి తెలంగాణ పల్లె పాటలు మరియు

జానపద గేయాలతో బతుకమ్మను వైరా చెరువుకు సాగనంపారు. విద్యార్థినులు నిర్వహించిన

కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు పూలతో తయారు చేసుకొచ్చిన బతుకమ్మలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అలా బతుకమ్మను తయారు చేయుటకు పిల్లలు వివిధ రకాల పూలను సేకరించటం ఒపికగా పేర్చటం అనేది నిజంగా ఆ గౌరమ్మ ఇచ్చిన అతిపెద్ద దీవేనగా మాట్లాడారు. ఆడపిల్లలకు పూలకు విడదీయరాని బంధం ఉంటుంది. అందుకే ఇలాంటి పూల పండుగ అంటే ఆడపిల్లలకు కనుల పండగేఅంటూ,

తెలంగాణా అంటేనే బతుకమ్మ, తెలంగాణా సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ. బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నాడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదొవ రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ముగుస్తాయన్నారు. ఎంతో ఘన కీర్తి కల్గిన బతుకమ్మ పండుగ తెలంగాణా అస్థిత్వానికి చిహ్నం. అడవి పూలే అమ్మవారిగా వెలసే అద్భుత దృశ్యం బతుకమ్మతో ఆవిష్కృతం అవుతుందని, ఆటపాటల మేళవింపు పల్లె తెలంగాణ ముచ్చటను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. అదేవిధంగా అంటువ్యాదులు, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడాలని వేడుకుంటూ ప్రకృతి గౌరిని ఆటపాటలతో పూజించే వేడుకే బతుకమ్మ అన్నారు. బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవటం, దేశవిదేశాలలోని తెలంగాణ ప్రజలు బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తూ మన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేస్తున్నారు. అటువంటి చరిత్ర సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాల వారికి అందివ్వడం మరియు పుస్తకాలలో ఉన్నటువంటి బతుకమ్మ పాఠంను అనుభవం ద్వారా విద్యలో భాగంగా పిల్లలకు ఈరోజుల్లో నేర్పించటం గోప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమం అంత చదువులో భాగమని మాట్లాడుతూ. మును ముందు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పిల్లలకు విద్యను భోదించాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, లగడపాటి ప్రభాకర్ , ప్రిన్సిపాల్స్ షాజీమాథ్యూ, భువన ప్రసాద్, ఎ.ఓ నరసింహారావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు..



ఖమ్మం/వైరా అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో

విజ్ఞాన్ స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన కేజీ సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రంగురంగుల పూలు, తంగేడు పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం కోలాటాలతో, బతుకమ్మ పాటలతో విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. ఉపాధ్యాయులు సైతం వయసును లెక్కచేయకుండా విద్యార్థులతో కలిసి ఆడిపాడి వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ కార్యక్రమం చాటిచెప్పిందని అన్నారు...ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ కేజీ సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు,ఉపాధ్యాలు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా పట్టభద్రుల

- నియోజకవర్గ సన్నాహక సమావేశం...
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని
- కలిసిన సీనియర్ నాయకులు గంటల వెంకటాచారి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలోని ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి ని కుర్నవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటల వెంకటాచారి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం గంటల వెంకటాచారి మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి విజయం కోసం కుర్నవల్లి గ్రామం నుండి, నియోజకవర్గ స్థాయి నుండి పూర్తి స్థాయిలో కష్టపడి పనిచేస్తామని నిరూపించారు. విద్యావంతులు, యువత, పట్టభద్రులందరినీ ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ సాధించేలా ప్రచారం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని కలిసిన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం, నల్లగొండ ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని ఖమ్మం పట్టణంలో ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా. సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ నమోదు ప్రక్రియ, పట్టభద్రుల ఓటు హక్కు వినియోగం అనే అంశాలపై చర్చించారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా చర్చించినట్లు కాపా. సుధాకర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత విలువైనదని, పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వోత్తమ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారు కాపా మహేష్, షేక్ జమాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధం సంఘాల వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పూల జాతరకు వేళాయె..

- ఎంగిలి పువ్వు బతుకమ్మతో మొదలు..

ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు

ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులంతా సంబరంగా జరుపుకునే వేడుక రాని వచ్చింది ఎంగిలిపూ బతకమ్మ తో మొదలయ్యే ఈ పండుగ జాతర మొదలైంది అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలుగు సంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ లోగిల్లోకి వచ్చేసింది.ఇదో పూల పండగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులు పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు సాగే పూల ఉత్సవం బతుకమ్మ భాద్రపద అమావాస్యనాడు ఎంగిలిపువ్వు బతకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిది రోజులు సాగి సద్దురు బతకము రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులు పాటు మహిళలు చేశాడావుడి అంతా ఇంతా కాదు. ప్రకృతి లభించే ప్రతి పువ్వు ఏది కోరి తెచ్చి రంగులతో పూల బతుకమ్మ పేర్చి నిత్యం గౌరీదేవిని ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మ మాట్లాడతారు ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వంత పాడుతారు. ఎంగిలిపువ్వు బతుకమ్మతో ముగుస్తాయి పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ అదే సమయంలో బతకంలోని పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు

బతుకమ్మ పూలకు ప్రత్యేకతలు ఎన్నో

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు గునుగు బంతి చామంతి కట్ల సంపంగి రుద్రాక్ష పోక బంతి మల్లె మందారం మరువం పారిజాతం కమలం తామర గన్నేరు గుమ్మడి గులాబీ పట్టుకుచ్చుల పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకుంటారు.బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తిశ్రద్ధలతో తయారుచేసిన బతుకమ్మను తీసుకొని ఆలయాల్లో వీధుల్లో అందరూ గుంపుగా కూడా సంబరాలు జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఈ సంబరాల్లో పాలుపంచుకుంటారు తెలంగాణ సంస్కృతిని తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను



పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు.

తొమ్మిది రోజులు బతకమ్మ వేడుకలు నైవేద్యాలు.

ఎంగిలిపువ్వు బతుకమ్మగా" మొదటి రోజు ఉదయం అత్యంత భక్తిశ్రద్ధల తో బతుకమ్మలను పేర్చి పూజిస్తారు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు బియ్యం పిండి నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు" రెండవ రోజు ఆస్వీజయ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పప్పు బెల్లంతో నైవేద్యం తయారు చేసి గౌరీదేవికి సమర్పిస్తారు అమ్మవారికి నివేదిస్తారు" మూడవరోజు ముద్దపప్పు బతకముతో మహిళలు సంబరాలు చేసుకుంటారు ముద్దపప్పు పాలు బెల్లంతో నైవేద్యం తయారుచేసి గౌరవదేవికి సమర్పిస్తారు."నాలుగవ రోజు నాన పెట్టిన బియ్యంతో బతుకమ్మ జరుపుకుంటారు నానబెట్టిన బియ్యం పాలు కలిపి నైవేద్యంగా తయారు చేసి అమ్మవారికి నివేదించి వేడుక చేసుకుంటారు."ఐదవ రోజు అట్ల బతకమ్మ జరుపుకుంటారు ఈరోజు అమ్మవారికి అట్లను దోశలను పెట్టి పూజిస్తారు" ఆరో రోజు బతకమ్మ జరుపుకోరు ఆరోజు అలిగిన బతకమ్మ తీరుతో సంబరాలకు దూరంగా ఉంటారు" ఏడవ రోజు వేపకాయల బతకముతో వేడుక చేసుకుంటారు వేప పండ్లు బియ్యం పిండి చుట్టి వాటిని బాగా వేయించి వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు "ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు వెన్న నువ్వులు బెల్లం కలిపి నైవేద్యంగా తయారుచేసి అమ్మవారికి నివేదిస్తారు "తొమ్మిదవ రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సభ్యులు బతుకమ్మతో జరుపుకుంటారు. ఆస్వీజయ శుద్ధ దశమి అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలు సభ్యులు బతుకమ్మతో తో రోజు అమ్మవారికి నైవేద్యం చేసి సద్దుల బతుకమ్మను గ్రాండ్ గా జరుపుకుంటారు.సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి నైవేద్యంగా పెరుగన్నం చింతపండు పులిహోర నిమ్మకాయను కొబ్బరి అన్నం నువ్వుల అన్నం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి నైవేద్యం పెట్టే వాటిలో రకరకాల తృణధాన్యాలు ఉపయోగిస్తారు.

ఆచారాలు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ పాట .

ఆచారాలు సాంప్రదాయాలు పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలు పాడుతారు. బతుకమ్మ పాటల్లో పురాణ ఇతిహాసాల కథలు మొదలుకొని తెలంగాణ వీరుల కథలు జానపదాలు కూడా ఉంటాయి.ముఖ్యంగా బతుకమ్మ బతకమ్మ పాటలు తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు మొదలుకొని ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ ఆటపాటలతో మహిళలు నోటి నుండి జాలువారు తాయి ఇంత చక్కని అందరూ సమిష్టిగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండుగ ఒకటి అని చెప్పటం తెలంగాణకే గర్వకారణం.



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

- వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలి
- ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు ,
- సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు

ఖమ్మం/ వైరా అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

వైరా మండలం సిరిపురం కేజీ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం రోడ్డులో మామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు , సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి నాటిన మొక్కలను బాధ్యతగా పెంచే విధంగా చూడాలి అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం దోహదపడుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ జంగా పుష్పవతి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సూర్యకుమారి, పంచాయతీ కార్యదర్శి నాగశేషిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణారావు ,



పాలకవర్గ సభ్యులు దరిపల్లి నారాయణ, నారపోగు కోటమ్మ, బొడ్డు తిరుపతమ్మ, పింగుల తిరుపతయ్య, నారపోగు నాంచారయ్య, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

12న ఖమ్మంలో మున్నూరు కాపు సంఘం నేతలు ఆత్మీయ సమ్మేళనం

- నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..


ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం : ?తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాల్లో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి సరైన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సంఘం నూతన జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం , సంఘం నాయకులు కొత్తా సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు . ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం , విస్తృత స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని మున్నూరు కాపు హాస్టల్ (బాలుర వసతి గృహం) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు వెల్లడించారు . ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను శనివారం జరిగిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు . ఉమ్మడి రాష్ట్రం నుండి కేబినెట్‌లో మున్నూరు కాపులకు ప్రాతినిధ్యం ఉండేదని , కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం లభించకపోవడం విచారకరమని పేర్కొన్నారు . రాబోయే రోజుల్లో తమ సామాజిక వర్గానికి రాజకీయంగా , చట్టసభల్లో , కేబినెట్‌లో తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ?రాజ్యసభ సభ్యులు , సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సారథ్యంలో ఒకే కులం – ఒకే సంఘం అనే నినాదంతో సమైక్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు . ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా



శీలంశెట్టి వీరభద్రం , ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ , కోశాధికారిగా మండూరు పూర్ణచందర్ రావు తో పాటు నూతన జిల్లా కమిటీని ఏకాభిప్రాయంతో ఎన్ను కున్నట్లు వివరించారు . ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంతో పాటు మహిళా , యూత్ , టౌన్ , రైతు , కార్మిక అనుబంధ సంఘాలను కూడా అదే రోజున ప్రకటించనున్నట్లు చెప్పారు . ?పార్టీలకు అతీతంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని మున్నూరు కాపు బంధువులు , ప్రజాప్రతినిధులు , నాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . మన హక్కుల పరిరక్షణ , యువతకు ఉపాధి , విద్యావకాశాలు , సామాజిక ఐక్యత సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు . విలేకరుల సమావేశంలో కాపు సంఘం నాయకులు కొత్తా సీతారాములు , ఏ. గాంధీ , తోట రామారావు , మెంతుల శ్రీశైలం , పారా నాగేశ్వరరావు , పొన్నం వెంకటేశ్వర్లు , హన్మంత రావు , ఏ. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు .

రఘునాథపల్లి మండల విద్యాధికారిగా ఉపేందర్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 10: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయ డు సిహెచ్.ఉపేందర్ కు రఘునాథపల్లి మండల విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఇన్చార్జీ జిల్లా విద్యాశాఖాధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు ఇక్కడ ఎంఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వెల్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రఘునందన్ రెడ్డిని బాధ్యతల న మనముంచి తప్పించారు. వెల్ది హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా తన సాధారణ విధులను కొనసాగించేటట్లు ఉత్తర్వులు జారీ ఇసి అయ్యాయి. నూతన ఎంఈవోగా సిహెచ్.ఉపేందర్ తక్షణమే బాధ్యతలు స్వీకరించి, సంబంధిత రికార్డులు, పైళ్లు, రిజిస్టర్లు, పెండింగ్ అంశాలను స్వాధీనం చేసుకోవాలని, సత్వరమే అనుసరణ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609